ఆలంపూర్ సంస్థానం

ఆలంపూర్‌ను పాలించిన బిజ్జల రెడ్డి వంశీయులు 'కర్నూలు కొండారెడ్డి బురుజు' పేరిట చెప్పుకొనదగిన చరిత్ర బీజాపూర్ రాజ్యములో సమర్థులైన సంస్థానాధీశులుగా గుర్తింపు ఆలంపూర్ నుంచి పల్లెపాడు వరకు సాగిన ప్రస్థానం భారత యూనియన్‌లో విలీనంతో రద్దయిన జాగీర్లు, దేశముఖ్ గిరీ-

బిజ్జల రెడ్డి వంశీయులు మహబూబ్‌నగర్ జిల్లా ఆలంపూర్ రాజధానిగా కొంతకాలం ఐన, ఆలంపూర్ తదితర ప్రాంతాలను పాలించారు. ఆలంపూర్‌కు 16 కిలోమీటర్ల దూరంలో కృష్ణానదీ తీరాన ఉన్న ప్రాగటూరు ఈ వంశీయులకు ఆలంపూర్ తర్వాత రాజధానిగా కొనసాగింది. ఈ వంశీయులు 16 శతాబ్దం ఆరంభం నుంచి ఆలంపూర్, కర్నూలు ప్రాంతాలను అమరాబాద్ పరగణాను తమ ఏలుబడిలోకి తెచ్చుకుని పాలించారు.

గోల్కొండ కుతుబ్‌షాహీల, బీజాపూర్ ఆదిల్‌షాహీల పక్షం వహించి అనేక యుద్ధాలలో విజయం సాధించిన పెద్ద తిమ్మనబోపాలునికి నాగగొడ, దేశాయి, నాదకరణముగా దక్కనీ ముస్లిం పాలకులు 'దేశముఖ్'గా అంగీకరించారు. ఈ వంశీయుల్లో తిమ్మ భూపాలుడు అసాధారణ ప్రజ్ఞా సమన్వితుడు, అరివీర భయంకరుడు, పరిపాలనాదక్షుడు, మహాకవి, కవి పండిత పక్షపాతి, ఈయన 'అనర్ఘరాఘవము' అన మహా ప్రబంధాన్ని రచించారు.

అనర్ఘ రాఘవములో నత వంశరాజుల బలపరాక్రమాదులను వర్ణించారు. గాయగోపాళగేయాధిరాయ, ఖడ్గ నారాయణ, గండరాదిత్య, గండభేరుండ సంగరజయ విహారి, రాయవేశ్యాభుజంగాది తన పూర్వీకుల శక్తి సామర్థ్యాలను వెల్లడించారు. తిమ్మభూపాలుడు, అతని సాయం చేస్తూ దానకర్ణులుగా కీర్తింపబడినారు. ప్రాగటూరు రాజధానిగా తన సంస్థానాన్ని పాలిస్తూ, అతని ఆధ్వర్యంలోనే ప్రతియేటా రామేశ్వరుని తిరునాళ్లు నిర్వహించేవారు. ఈ తిరునాళ్లలో విద్వత్ గోష్ఠులు నిర్వహించి, పండితులను సత్కరించేవారు. ఈ గోష్ఠులకు భారతదేశమందలి సంస్కృత పండితులు, తెలుగు విద్వాంసులు హాజరయ్యేవారు. తిమ్మభూపాలుడు వారందరినీ ధన, కనక, వస్త్ర, వాహనములతో సత్కరించేవారు.

కళ్యాణీ చక్రవర్తిని ఓడించి రాజ్య రాజ్యాన్ని వశపరుచుకున్నాడు. జనవేశ్వరుని ప్రభావముతో బిజ్జలుడు (తిమ్మ భూపాలుడు) వీరశైవ మత వ్యాప్తికి పూనుకున్నారు. బిజ్జల రెడ్డి వంశీయుల ఆరాధ్య దైవము రామేశ్వరస్వామి.

బిజ్జల వంశం: 1. దాదభూపాలుడు : బిజ్జల వంశమునకు ఆద్యుడు. ఆలంపూర్ సంస్థాన పాలనా బాధ్యత వహించి ప్రజారంజకముగా పాలించారు.

2. [illegible] విక్రమార్కుడు కలిగి, దానధర్మములతో ఆలంపూర్‌ను పాలించాడు. ఆలంపూర్ ఆలయంలో నిత్యపూజలు, నిత్యారాధనలు, ధూప, దీప, నైవేద్యాదులు ఉత్సవాలు ఈయన హయాం నుంచే ప్రాచుర్యం కొందాయి. ఎరగొండభూపాలుడు, చెన్న నరపతి అను ఇతని కుమారులు సకల విద్యలను అభ్యసించి రాజ్యపాలనలో పాలుపంచుకునేవారు.

3. చెన్న నరపతి : తండ్రి కుప్ప భూపాలుని అనంతరం ఎరగొండ భూపతి కొంతకాలం రాజ్యపాలన చేశాడు. ఇతని అనంతరం సోదరుడు చెన్న నరపతి ఆలంపూర్ రాజ్యమును అతి సమర్థవంతంగా పాలించారు.

4. చినతిమ్మరాజు : చెన్న నరపతి తనయుడు. వెన్నాక్ష గోత్రమును పవిత్రము గావించిన మహనీయుడు. తండ్రివలె రాజ్యమును సమర్థంగా పాలించి, సంస్థానాధీశులలో మేటి అనిపించుకున్నాడు. ఇతనికి అప్పన్నపతి, రంగనరేంద్రుడు, కొండభూపాలుడు, కృష్ణ భూపాలుడు అనే నలుగురు కుమారులున్నారు.

5. కొండ భూపాలుడు : బిజ్జల వంశములో ప్రఖ్యాతిగాంచిన ప్రభువు. కర్నూలు పట్టణములోని 'కొండారెడ్డి బురుజు' ఈయన పేరిటే చరిత్రకెక్కింది. 'గాయ గోపాళ గేయాధిరాయ బిరుద మండనుడు, భయంకర భండనుడు, భవ్య గుణపాళి, కొండభూపాలమౌళి' అని కీర్తింపబడినారు. గండరాదిత్య, గండభేరుండ ఖడ్గ నారాయణ వంటి బిరుదులు కొందారు. బీజాపూర్, ఆదిల్‌షాహి గౌరవము, ప్రేమాభిమానం పొంది కర్నూలు, ఆలంపూర్ మండలాల పాలకుడిగా నియమితుడయ్యాడు. అనేక చెరువులు, కుంటల ద్వారా ప్రజలకు మంచినీటి వసతులను అందించారు. ఈయనకు గోపమ్మ, బక్కమ్మ, రంగమ్మ అనే ముగ్గురు భార్యలు ఉన్నారు. గోపమ్మ ద్వారా అప్పనరపతి, రామన నృపాలుడు జన్మించారు. బక్కమ్మ ద్వార కృష్ణ భూపాలుడు, రంగమాంబ ద్వార తిమ్మన వెంగన జన్మించారు.

6. బిజ్జల రామన నృపాలుడు : సద్గుణ సంపన్నుడు. బీజాపూర్‌రాజుల తరఫున అనేక యుద్ధాల్లో పాల్గొని విజయం సాధించారు. విజయనగర, కుతుబ్షా సైన్యముల సాయంతో బీజాపూర్ రాజులు అహ్మద్‌నగర్‌పై జరిపిన పోరాటంలో వీరోచితంగా పోరాడాడు.

7. యాగప్రభువు : నిరుపమాన శౌర్య ధైర్యాది గుణగణాదులు కలిగిన వారు. అనర్ఘరాఘవములో ఇతని గురించి "విపుల జయ పేటి యెవ్వాని శశయశశ్శాటియాగ ధూదన కిరీటి, వెనయ జాలు నెయూనాలి నృపతి

కోటి' అని కీర్తింపబడినాడు.

8. ఎర్రగొండ భూమీశుడు : రుద్ర ప్రభువు జ్యేష్ఠ కుమారుడు. ఇతడు సంగర రంగ విహారి, అసమానుడని కీర్తి పొందాడు. ఇతని సమరశూరత్వము, అపార శక్తి సంపదల వలన ఆలంపూర్ రాజ్యములో విశేష కీర్తిగాంచాడు.

9. పెద్ద తిమ్మభూమీశుడు : చరిత్ర ప్రసిద్ధికెక్కిన ఆలంపూర్ సంస్థానాధీశుడు. బీజాపూర్ ఆదిల్షాహీ సుల్తానుల అనుగ్రహముతో సురపుర పాలకులైన బేరరు ప్రభువులను ఓడించి ఆలంపూర్ పరగణాలోనున్న శేరీలు పొందాడు. ఈ విషయాన్ని నాటి మేజర్ జనరల్ హంపటన్ రికార్డుల (14.11.1854) ద్వారా వెల్లడైంది. గండ భేరుండ, రాయవేశ్యాభుజంగాది బిరుదులు కలిగి ఉన్నాడు. తర్లికోట యుద్ధానంతరం బళ్లారిలోని ప్రధాన భూభాగాన్ని ఆదిల్షాహీలు ఆక్రమించారు. ఈ యుద్ధంలో విశేషంగా సహకరించిన పెద తిమ్మారెడ్డిని ఆలంపూర్, కర్నూలు సీమల సర్ నాదగౌడ, సర్ దేశాయ్‌గా నియమించారు. 1686లో ఔరంగజేబు బీజాపూర్‌ను ఆక్రమించిన అనంతరం, అతని ఆదేశంతో గయాసుద్దీన్ ఖాన్ కర్నూలు ఆక్రమించిన సమయంలోనూ పెద్ద తిమ్మారెడ్డి పదవులకు ఎలాంటి విఘాతం కలుగలేదు. అతని తర్వాత ఐదు తరాలు కూడా పెద్దతిమ్మారెడ్డి బిరుదులను పొంది పాలనగావించారు.

10. కృష్ణ భూపతి : పెద తిమ్మారెడ్డి కుమారుడు. యశస్సు కలిగినవారు, పరాక్రమశాలి, దానకర్ణుడు. వనపర్తి సంస్థానాధీశుడైన అప్పభాషా గోపాలరాయుని సోదరి లచ్చమాంబను వివాహం చేసుకున్నాడు.

11. తిమ్మ భూపాలుడు : కృష్ణ భూపతి%--% లచ్చమాంబల తనయుడు. ఆలంపూర్ సంస్థానాధీయులైన బిజ్జల వంశానికి చెందిన రెడ్డి రాజుల చరిత్రను తెలిపే అనర్ఘరాఘవమును రచించాడు. చింతకుంట ధర్మరాజు కుమార్తె అక్కమాంబను వివాహం చేసుకున్నాడు.

12. నర్సింహారెడ్డి : బిజ్జల వంశంలో ప్రసిద్ధినొందిన మరికొందరు సంస్థానాధీశులలో తిమ్మ భూపాలుడిన ఐదో తరానికి చెందిన నర్సింహారెడ్డి ఒకరు. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్ల భాషల్లో నిష్ణాతుడు. కవి పండితులు, రచయిత ఈ వివరాలు 'ఆలంపూర్ శిథిలములు' అనే గ్రంథములో గమనించగలము. రాణి శర్మ తెలిపారు.

నర్సింహారెడ్డి తనయుడు కాంతారెడ్డి ఆలంపూర్, అమీనాబాద్ 'పట్టేల్'గా అధిపతి. కాంతారెడ్డి భార్య లక్ష్మీదేవమ్మ. ఈమె అత్త వెంకటమ్మలకు మధ్య వెర్పడిన కలహాలు పెర్పడ్డాయి. దీంతో ప్రభుత్వ ప్రతినిధి మధ్యేమార్గం కాను వెంకటమ్మకు ఆలంపూర్ శేరీ భూములు, మారుమనగాల జాగీర్లు అప్పగించారు. లక్ష్మీదేవమ్మకు పల్లెపాడు జాగీరు, కీడువరం శేరీలు దక్కాయి. ఈ నేపథ్యంలో వెంకమ్మ మారుమనగాలలో, లక్ష్మీదేవమ్మ ప్రొగటూరులో ఉంటి తమ సంస్థాన భూభాగములను అనుభవించారు. గోపాలుపేట రాజా రేవారావు సన్నిధిలో ఉన్న లక్ష్మీ దేవమ్మ రామారెడ్డి తనయుడు నర్సింహారెడ్డిని దత్తతతీసుకుని యువరాజుకి అతని పేర రాయించింది.

13. చిన్నమ్మ : లక్ష్మీ దేవమ్మ దత్తపుత్రుడు నర్సింహారెడ్డి సహజ వారసుల వల్ల ఏర్పడిన అలంకములతో కర్నూలు సరాయను ఆక్రమించి, తన సపరివారముతో ఆంధ్రప్రదేశులో కొంతకాలం నివసించింది. అనంతరం అయిజ సోంపురము అగ్రహారీకుడు గోపాల కృష్ణమాచార్య (నిజాం ప్రధానమంత్రి సందూలాల్ గురువు) ఈమెకు ఆశ్రయం ఇచ్చారు. ఆచార్యుల వారు ఈమెకు ఆలంపూర్ తాలూకా దేశ్‌ముఖ్, అమీనాబాద్ తాలూకా దేశ్‌ముఖ్ పదవులు ఇప్పించారు. ఈ మేరకు బ్రిటీష్ ప్రభుత్వం కూడా ధ్రువపరిచినప్పటికీ, ఆచార్యుల వారి మరణంతో చిన్నమ్మకు కేవలం పల్లెపాడు, కాన్ని శేరీలు మిగిలాయి. చిన్న మరూర్‌కు చెంది వెంకట ధర్మారెడ్డిని దత్తత తీసుకుని పెంచింది. ఈయన పల్లెపాడు జాగీరు, మారుమనగాల క్యాతూరు గ్రామాల్లో శేరీలను అనుభవించారు. ఇతని కుమారులు నరసింహారెడ్డి, అనంతారెడ్డి. ఇతని మామ వల్లగొండ జిల్లాలోని బాలుసాహెలు పేట చెన్నకృష్ణారెడ్డి (వనపర్తి రాణి శంకరమ్మ సోదరుడు ఎస్. ఎస్. రెడ్డి కుమారుడు)

14. చంద్రశేఖరరెడ్డి :

నర్సింహారెడ్డి కుమారుడు చంద్రశేఖరరెడ్డి. ఈయన సంస్కృతం, ఆంధ్రము, ఆంగ్లము, ఉర్దూ భాషల్లో నిష్ణాతుడు. న్యాయశాస్త్రాన్ని అభ్యసించాడు. వనపర్తి సంస్థాన మునసిబ్ లక్ష్మీకాంతారెడ్డి కుమార్తె సరస్వతమ్మను వివాహం చేసుకున్నాడు. ఇతని కృషి వల్లే చెన్నకేశవ స్వామి తిరునాళ్లు ఘనంగా జరుగుతున్నాయి. దేశభక్తితో కాంగ్రెస్ పార్టీలో చేరి స్వాతంత్రోద్యమంలో పాల్గొన్నారు. 1931లో అనర్ఘరాఘవము (ఆలంపూర్ బిజ్జల వంశీయుల చరిత్రను తెలిపే గ్రంథం)ను ముద్రింపజేశాడు. చంద్రశేఖరరెడ్డికి ఇద్దరు భార్యలు. మొదటి భార్య తనయులు గోరవర్ధన్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, ఇందిరమ్మ. రెండో భార్య తనయుడు రామేశ్వరెడ్డి. బిజ్జల వారి సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన తర్వాత పీరి జాగీర్లు, దేశ్‌ముఖ్‌లో పోయాయి.